AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
ఆదివారం 22, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 232 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# యోగాతో మానసిక శాంతి

- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు.





వార్త 2లో



## దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం

- తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది
- నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

పొన్నం ప్రభాకర్



2

## కక్ష సాధింపుకే కేసులు



4

## క్వారీ యజమానికి బెదిరింపులు

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్

## ఆరు రోజుల్లోనే రూ.7,770 జమ

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు.

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు.

మంత్రి పొంగులేటి



2

2

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు



# దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం

## తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

## నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ–హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

## పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

# యోగాతో మానసిక శాంతి

## విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం

## ప్రత్యేక అతిథిగా హాజరైె యోగాసనాలు వేసిన ప్రధాని

## యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోదీ వ్యాఖ్య










**విశాఖపట్టణం, అక్షిత ప్రతినిధి :**

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

## భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్– భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్–ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# కక్ష సాధింపుకే కేసులు

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సంగారెడ్డి జిల్లా, అక్షిత ప్రతినిధి :**

ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పందించారు. కౌశిక్‌రెడ్డిపై పగతో దొంగ కేసు పెట్టి శనివారం చూసి అరెస్టు చేశారని మండిపడ్డారు. శనివారం, ఆదివారం అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఎన్నిసార్లు చెప్పినా లెక్కజేయకుండా కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేశారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఫార్ములా వన్ రేస్‌ని రాష్ట్రానికి తెచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌ని కూడా రేవంత్ ప్రభుత్వం సతాయించిందని హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో కేడీలు, బేడీల రాజ్యం నడుస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అంటే రేవంత్‌కి భయం... నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకొని భయపడుతున్నారని విమర్శించారు. సీఎం కుర్చీకి ఉన్నా విలువను కూడా రేవంత్‌రెడ్డి తీస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం జిన్నారంలో పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హరీష్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మానిక్‌రావు , ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి. రైతు అయితే చాలు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రేవంత్‌రెడ్డి ఓఆర్ఆర్ లోపల ఉన్నా రెండు లక్షల ఎకరాలకు రైతుబంధు ఇవ్వట్లేదు. సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల రైతులపై రేవంత్‌రెడ్డి పగ పెంచుకున్నారు.. వారికి ఎందుకు రైతుబంధు ఇవ్వట్లేదు. సాగులో ఉన్న భూములకు రైతుబంధు ఎందుకు ఇవ్వరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో లక్ష మందికి పెన్షన్లు తొలగించారు. అన్ని ఎగ్గొడుతున్నందుకే ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటాం. కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు. ఒక్కో రైతుకు రేవంత్‌రెడ్డి రూ. 12 వేల రైతు భరోసా బాకీ పడ్డారు. ఓట్ల కోసం ఇప్పుడు రైతు భరోసా వేశారు. ఇంకా సగం మందికి రుణమాఫీ కాలేదు. రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పి.. రూ.15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రూ. 2 లక్షల్లోపు అందరికీ మాఫీ కాలేదు. రైతు బీమా ప్రీమియం ఆరు నెలలుగా కట్టకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబాలకు బీమా డబ్బులు రావడం లేదు. దేవుళ్లపై ఒట్టు వేసి మాట తప్పారు. కేసీఆర్ ఇచ్చిన పథకాల్లో కోతలు పెట్టడం తప్పా కొత్త పథకం ఒక్కటైనా తెచ్చారా. లగచర్ల, పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసిన చరిత్ర రేవంత్‌రెడ్డిది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలైంది. రైతుబంధు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధిస్తాం. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో ఏ రైతును, స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతారు. తెలంగాణలో అందాల పోటీలు పెడితే ఏం జరిగిందో అందరికీ తెలుసు' అని హరీష్‌రావు పేర్కొన్నారు.

# నిత్యం యోగా సాధనతో పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చు


## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతి యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ ముఖ్య అతిధిగా హజరయినారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన యోగాను ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవారన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వపడాలని, యోగా సాధన చేయడం ద్వారా



ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా వుంటామని. అలాగే యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పోడిగించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్‌తో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది విధ్యార్థులు ఉత్సహంగా యోగాసాలు సాధన చేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్,బోనాల కిషన్, ప్రభాకర్ రావుతో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ఆరోగ్యవంతమైనా సమాజం కోసం ప్రజలు తమదినచర్యలో యోగాను భాగంచేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరెట్ కార్యాలయ ఆవరణం లోని గార్డెన్ లో నిర్వహించిన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా లో పాల్గొన్ని యోగాసనాలు చెసారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిదుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉపశమనంలా ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘాకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా లాంటి ఆనారోగ్య సమస్యలు ఎదురుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం యోగా, ధ్యానం చేయాలనీ సూచించారు.ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయటం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, రోగ నిరోధక శక్తిపెరిగిఅనారోగ్యసమస్యలని ఆదిగమించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ పి చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అ ద్విచక్ర వాహనంపై 233 ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీలో చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి ఈ చలాన్లు మొత్తం 45,350 కావడంతో జరిమానా మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**జవహర్ నగర్ అక్షిత ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిమేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ జవహర్ నగర్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్ మేకల కావ్య బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్ గోగుల సరిత టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి జవహర్ నగర్ సీఐ సైదయ్య అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ మహిళా ఎస్ ఐ బీ మమత జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్ రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మెన్ కుందారం గణేష్ చారి మాజీ కార్పొరేటర్లు కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగాదినోత్సవం





## ముఖ్య అతిథిగా హాజరైన ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శనివారం రోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం దీప్తి శ్రీనగర్ లోని ధర్మపురి క్షేత్రంలో ధ్యానం ఆత్మజ్ఞానం సమీక్ష , సమావేశం క్లాసు కి ముఖ్య అతిథులుగా ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ హాజరయ్యారు. జైపాల్ మాట్లాడుతూ యోగా, ధ్యానం అనేది ఎంతో గొప్ప అనుభూతి నీ, చక్కటి ఆరోగ్యం ను కలిపి ఉంచే ప్రక్రియ అని ఇలాంటి గొప్ప విషయాన్ని పురస్కరించుకొని ఈరోజు యోగా డే జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు యోగా చేస్తూ ధ్యానం చేస్తూ అందరూ మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి జైపాల్ మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ తో పాటు హాజరైన వారిని శాలువ లతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందరు, కవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ప్రపంచమే ఆరోగ్యంగా అవుతుంది

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండారు వీరబాబు

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, యోగా గొప్పతనాన్ని ప్రపంచానికి మరలా గుర్తుచేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు మండలంలోని తెల్లబల్లి గ్రామంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్ ఆధ్వర్యంలో హైస్కూల్ లో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య



అతిథిగా బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు పాల్గొని మాట్లాడుతూ.. యోగా ప్రతియొక్కరి జీవితంలో భాగమైతే మన వ్యక్తిగత - మానసిక జీవితం అద్భుతంగా ఉంటుంది, మన కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, మన సమాజం ఆరోగ్యంగా ఉంటుంది, మన దేశం ఆరోగ్యంగా ఉంటుంది... యోగా తో ప్రపంచమే ఆరోగ్యంగా అవుతుంది.యోగా అలవరుచుకుంటే, ఎవరికి వారే వైద్యులు అయిపోతారు.. మీ జీవితాలను మార్చుకుంటారు అని అన్నారు.

## మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగా:

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ అని,చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం మన సాంస్కృతి గొప్పతనాన్నిగుర్తు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య దాదాపు 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు.యోగ విశిష్టత దాని ప్రాముఖ్యత దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు.ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో అలవర్చుకోవాలన్నారు. మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసి సాధనమే యోగా అన్నారు. యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం అని మన ఆరోగ్యానికి మొన్న శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,ఆయుష్ జిల్లా ఇంచార్జ్ మైదం రాజు, డిపిఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబ శివరావు, సిపిఓ గోవిందరాజన్, డి బి సి డి వో పుష్పలత, తాసిల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్ , యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యానరకంగా మారిన హఫీజ్ పేట్ - చందా నగర్ మంజీర పైప్ లైన్ రోడ్డువిస్తరణ పనులు..

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతూ భాజాపా ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర.**

**ఊసరవెల్లి లాగా పార్టీలు మారుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే అరకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ వెంటనే రాజీనామా చేయాలి.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నిత్యం నరకయాతన పడుతూ వేలాది మంది వాహనదారులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలన్న చదువుకునే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా రోడ్ల పరిస్థితి బాగు లేక నిత్యం నరకం చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ నాయకత్వంలో ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ సమక్షంలో, డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన ఈరోజు హఫీజ్పేట్ మంజీరా రోడ్డు నుండి చందానగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా సమస్యలపై భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించారు.నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ, వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అధికారుల నిర్లక్ష్యం ,ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను భారతీయ జనతా పార్టీ భుజాలపై వేసుకొని సమస్యల పరిష్కార దిశగా ప్రజా పోరాటం చేస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తెలిపారు.వర్షాకాలం నెత్తిమీదికి వచ్చిన సమయంలో అధికారులు ఇప్పుడు మత్తు నిద్ర వదిలి ఎక్కడ రోడ్డు అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తూ రాక్షసానందం పొందుతున్నారు, తస్మా జాగ్రత్త ప్రజలను ఇబ్బంది పెడితే వదిలే ప్రసక్తే లేదని అధికారులను, ప్రజా ప్రతినిధులను హెచ్చరిస్తూ ,నిలిచిపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి రోడ్ల సమస్యలపై వినతి పత్రం రాసి జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ ,కో -కన్వీనర్, రాష్ట్ర జిల్లా డివిజన్ మాజీ- నూతన అధ్యక్షులు, మహిళా మోర్చా, యువ మోర్చా, వివిధ కాలనీ ఆదిత్య అపార్ట్మెంట్స్, వినాయక నగర్, ప్రకాష్ నగర్, ఏపీ ఎన్జీవో కాలనీ, సాయిరాం టవర్స్, వైశాలి నగర్, ఆల్విన్ కాలనీ ,మైత్రి నగర్ ,మదీనాగూడ , కల్కి హైట్స్ , ఆర్టీసీ కాలనీ, మై హోమ్ జెవెల్, ఇంజనీరింగ్ ఎంక్లేవ్, హుడా కాలనీ, కాలనీవాసులు ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అధికార లేమితో అరాచక చర్యలు !

## సంపాదకీయం...

**అధికారం లేకపోతే ఎంతగా తెగిస్తారనడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విపక్షాలే నిదర్శనం. ఎపిలో అయితే జగన్ తన విధ్వంసక రాజకీయాన్ని మరోమారు ప్రయోగిస్తున్నారు. పల్నాడు పర్యటనలో ఆయన చేసిన హంగామా ఇద్దరి ప్రాణాలు తీసింది. చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లే క్రమంలో ఇంత హంగామా అవసరమా అన్నదే సామాన్యుల ప్రశ్న. పరామార్శలకు వెళుతున్నారా లేక...రాజకీయ హంగామాకా అన్నది జగన్ జవాబిచ్చుకోవాలి. జగన్ అధికారంలో ఉండగా ప్యాలెస్ దిగిరాలేదు. సామాన్యుల గోడు పట్టించుకోలేదు. అమరావతి రైతుల ఆందోళనలు వినలేదు. చనిపోయిన వారి గురించి ఆలోచించలేదు. ఇలాంటి మనస్తత్వం ఉన్న జగన్ కేవలం రాజకీయ అధికారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగించారు. తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు.**



అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్న తీరు దారుణంగా ఉంటోంది. తమ పాలనా కాలంలో స్వర్గాన్ఇన భువికి దించామన్న లెవల్లో వీరు ప్రాచరం చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. నిజానికి విమర్శలకు కూడా హద్దులు ఉంలాలి. రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు.చేతిలో పత్రికలు, బాకా ఛానలల్లు ఉన్నాయన్న ధైర్యంతో ఏదిపడితే అదే వార్తలుగా మలుస్తున్నారు. ప్రజలసమస్యలు పక్కకు పోయాయి. వారి బాకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా .. తమపాలనా కాలంలోని గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. తెలంగాణలో ఇప్పుడు కవిత కూడా బలయుదేరారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన సమయంలో గుర్తుకు రాని సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తున్నాయి. బిసిలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు, పూలే విగ్రహాలు అన్నీ కవిత నోటినుంచి తన్నుకు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబును, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్న విషయాన్ని ప్రజలు ఇంకా మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. ఇరు రాష్ట్రాలను అప్పుల్లో ముంచేశారు. మరో పదేళ్లయినా కోలుకోలేని విధంగా కుప్ప చేసి వెళ్లారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. ఇసుక, మట్టి మాఫజయాలతో పాటు భూకబ్జాలు చెప్పనక్కరలేదు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ.. గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్న తీరుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అయ్యో జర్నలిస్టులంటూ రాగాలు తీస్తున్నారు. జర్నలిస్టులను అంటరానివారిగా చూసిన ఘనత ఈ ఇద్దరు నాయకులకే చెల్లింది. తెలంగాణలో పదేళ్లపాటు జర్నలిస్టులు అనుభవించిన క్షోభ అంతా ఇంతా కాదు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజారి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం ప్రజలను కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిన కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. ఎపిలో జగన్‌దీ అదే పరిస్థితి. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. ఈ ఫార్ములా రేసులో అప్పనంగా డబ్బులు దాటిస్తే కేసు పెట్టరాదు. పార్టీల ముసుగులో రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది.

## ఆర్టీసీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ..

### ఆర్టీసీ 8.వ రాష్ట్ర మహా సభను విజయవంతం చేయండి..

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థఆర్టీసి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఆర్టీసిలో బిసి ఉద్యోగులు నూటికి 50% పైగా ఉన్నారు. కానీ ఆర్టీసిలో బిసి ఉద్యోగులకు అడుగడుగున అన్యాయం, వివక్షత కొనసాగుతుంది కోల రాజు గౌడు పరుష శ్రీశైలం యాదవ్ అన్నారు...కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డిపో కార్యాలయం ముందు టీజీ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఈనెల 24 వ తారీకున సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అదే విధంగా బిసి ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కారం కావడం లేదు. నేడు ఆర్టీసిలో కిలోమీటర్స్ పెంచి ఓ.టి. డ్యూటీల పేరుతో ఉద్యోగులపై విపరీతమైన పనిభారం పెంచినారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి మహాలక్ష్మి పథకాన్ని మనమందరము స్వాగతించడమే కాకుండా మన ఎం.డి.ఆదేశాలకు అనుగుణంగా మనమందరము మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసిలో విజయవంతంగా అమలు చేయగలిగాము. కానీ మహాలక్ష్మి పథకం వలన ఆర్టీసి ఉద్యోగులపై మరింత పనిభారం పెరిగినది. ఆ పథకం వలన వచ్చే ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ఆర్టీసి యాజమాన్యంపైన ఉన్నది.ఆర్టీసి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2009 నవంబర్ 9న ఆవిర్భావ సభ, 2011లో మొదటి మహాసభ జరుపుకొని అనేక రీజియన్లలో భారి ఎత్తున సభలు, సమావేశాలు పెడుతూ ఆర్టీసి బిసి ఉద్యోగులలో చైతన్యం తీసుకు రావడమే కాకుండా బిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ డానికి ఆర్టీసి యాజమాన్యంచేత అనేక సర్క్యులర్స్ తీసుకోవడమే కాకుండా, బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘానికి జూబ్లీ బస్ స్టేషన్లో రాష్ట్ర కార్యాలయం ఆర్టీసి యాజమాన్యం కేటాయించడం జరిగింది.బస్ భవన్లో మన యొక్క సంఘం ఆర్టీసి యాజమాన్యాన్ని ఒప్పించి వారి అనుమతితో మాహాత్మా జ్యోతిభాపూలే నిలువెత్తు ఫొటోను పెట్టడం జరిగినది. బిసి ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా మహాత్మా జ్యోతిభా పూలే ఉత్సవాలు అధికారికంగా యాజమాన్యం జరుపు విధంగా సర్క్యులర్స్ తీసుకోగలిగాము. గతంలో సాధించుకున్న సర్క్యులర్స్ అమలుకావటం లేదు. ఆర్టీసి ఉద్యోగుల సమ్మె తరువాత పరిస్థితులు మారిపోయినవి. ఒ.టి. డ్యూటీల వలన కార్మికులు అనేక ఇబ్బందులకు



గురికావడమే కాకుండా వారి యొక్క కుటుంబానికి సమయాన్ని కేటాయించలేని పరిస్థితి ఏర్పడింది. నేడు ఆర్టీసిలో లీవులు దొరకని పరిస్థితి, ఆఫ్లో డ్యూటీ చేస్తే తప్ప లేదా డబల్ డ్యూటీలు చేస్తేనే లీవ్ దొరికే పరిస్థితి ఉన్నది. 2021పే-స్కేల్ చేసి ఉద్యోగులని ప్రభుత్వంలో విలీనం చేయాలనేదే మా సంఘం యొక్క విజ్ఞప్తి. బిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా డిపో స్థాయిలో, రీజియన్ స్థాయిలో ఇ.డి. స్థాయిలో, బస్ భవన్ స్థాయిలో జాయింట్ మీటింగ్స్ జరిగే విధంగా సర్క్యులర్స్ జారీ చేయాలని కోరు చున్నాము.కావున బహుజన ఉద్యోగులారా ఆర్టీసిలో బిసి/ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ కలుపుకొని నూటికి 95% మనమే ఉన్నాము. ఈ సంస్థ అభివృద్ధికి పాటుపడేది మనమే. ప్రస్తుత పరిస్థితిలో ఆర్టీసిలో మనమందరం "ఐక్యమవుదాం- హక్కులను సాధించుకుందాం -సంస్థ అభివృద్ధికి పాటుపడదాం".కావున టి.జి.ఎస్.ఆర్.టి.సి. బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ రాష్ట్ర మహాసభకు బిసి.ఎస్సీ.ఎస్టీ/మైనార్టీ ఉద్యోగులు పెద్ద ఎత్తున కదిలివచ్చి సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎం మహేష్ యాదవ్ ఉమాదేవి కృష్ణ కవిత తదితరులు పాల్గొన్నారు..



## పిస్టల్‌తో బెదిరించి దోపిడీ: నలుగురిని అరెస్ట్ చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు

**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

పేట్ బషీరాబాద్ పోలీసు విభాగం కీలకమైన దోపిడీ కేసును ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేసింది . కిరాణా షాపు యజమానిని బొమ్మ పిస్టల్ (లైటర్ రూపంలో) చూపించి నగదు లాక్కొన్న కేసులో ఈ నిందితులు పట్టుబడ్డారు. శనివారం పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ బాల గంగిరెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.రాజస్థాన్‌కు చెందిన మహేందర్ ఖాన్ (27) ఉపాధి నిమిత్తం షాపూర్‌నగర్‌కి వచ్చి



అక్కడే నివాసం ఉండేవాడు. ఇతడు కిరాణా షాపులకు సరుకులు సరఫరా చేసే పని చేసేవాడు. మహేందర్ తన స్నేహితులు రాస్తాం ఖాన్ (25), రాహుల్ ఖాన్ (24) లను కూడా నగరానికి రప్పించి పనిచేయిస్తుండగా, అదే ప్రాంతానికి చెందిన దీపక్ అశోక్ పవర్ (24)తో స్నేహం ఏర్పడింది.ఈ నలుగురు కలిసి త్వరగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో, కిరాణా షాపులపై గమనింపు పెట్టారు. మహేందర్ ఖాన్ కొంపల్లి ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ కిరాణా షాపు ఓనర్ రాత్రివేళ డబ్బు తీసుకువెళ్తాడని తెలుసుకుని, ఈ నెల 11వ తేదీ రాత్రి 10:30 సమయంలో యాక్టివా బైక్స్‌పై వచ్చి బొమ్మ పిస్టల్ చూపించి నగదు సంచిని లాక్కొని పరారయ్యారు.ఈ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యి 500కిపైగా సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించారు. నిందితులు హెల్మెట్లు, మాస్కులు ధరించి ఉన్నా, ఓ కిరాణా షాపులో సీసీ కెమెరా వారి ముఖాలను రికార్డ్ చేయడంతో క్లూ దొరికింది. అనంతరం పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ?71,150 నగదు, బొమ్మ పిస్టల్, 4 సెల్‌ఫోన్లు, 2 యాక్టివా బైకులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై మునుపటి కేసులు లేవని, వారు దోచిన మొత్తంలో సెల్‌ఫోన్లు, ఇతర వస్తువులు కొనుగోలు చేసినట్టు తెలిసిందని, వాటి కోసం రికవరీ చర్యలు కొనసాగుతున్నాయని ఏసీపీ బాల గంగిరెడ్డి తెలిపారు. ఈ కేసును సవాలుగా తీసుకుని ఛేదించిన క్రైమ్ ఇన్స్పెక్టర్ విజయ్, సీఐ విజయవర్ధన్, పోలీసు టీం సభ్యులు అజయ్, తిమ్మప్ప, రాజులను ఆయన ప్రత్యేకంగా అభినందించడమే కాదు, రివార్డు కోసం సిఫార్సు చేస్తామన్నారు.

## బీ హెచ్ ఈ ఎల్ పాఠశాలలో...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సందర్భంగా, బీహెచ్ఈఎల్ వాకింగ్ టీం బిహెచ్ఇఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిఐ శశికాంత్ రెడ్డి, హనుమంతరావు మరియు పవన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యత గురించి, లాభాల గురించి వివరించి, యోగా ఆసనాలు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో కంజర్ల కృష్ణమూర్తి,, చంద్రయ్య, సన్నీ, రామకృష్ణ, బసవరాజు, బాలకృష్ణ, చంద్రశేఖర్ ,గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, పోచయ్య, బాల నరసింహ, శేషగిరి, చంద్రారెడ్డి ,శ్రీనివాస్, హేమాద్రి, సత్యనారాయణ, సుబ్బారావు తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## యోగాను మించిన మెడిసిన్ లేదు

### - ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

యోగా సాధనతో శారీరకంగా మానసికంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు.



శనివారం మండల కేంద్రంలోని స్థానిక నాంపల్లి గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మనస్సు శరీరం మధ్య సమతుల్యత ఉంటుందని యోగాను మించిన ఔషధం లేదని అన్నారు. విద్యార్థులకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుందని ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవచ్చు అన్నారు. ప్రతి దినం ఉదయం సాయంత్రం వేళలో యోగా చేయడం వలన యోగాతో మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని రక్తపోటును తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని ఆందోళన తగ్గిస్తుందన్నారు. దీర్ఘకాలిక వెన్ను నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ యజమానికి బెదరింపులు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్

**హనుమకొండ, అక్షిత న్యూస్:**

క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కాజీపేట రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు తరలించారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ అనంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది. క్వారీ యజమాని మనోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్చి ÷వ్ చేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు అయినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాదించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అంతకుముందు బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేను హన్మకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వరంగల్ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. మరోవైపు అక్రమంగా గ్రానైట్ క్వారీని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తే అరెస్టులు చేస్తున్నారని రెడ్డి ఆరోపించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# ఇంగ్లాండ్‌పై పంత్ సెంచరీ

**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ అదరగొట్టాడు. 65 పరుగులతో వ్యక్తిగత స్కోర్?తో రెండో రోజు బ్యాటింగ్?కు దిగిన పంత్ అదే జోరు ప్రదర్శించాడు. మరో 35 పరుగుల జోడించి శతకం పూర్తి చేశాడు. సిక్స్?లు, బౌండరీలతో ప్రత్యర్థి బౌలింగ్?ను ధీటుగా ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే 99 పరుగుల వద్ద భారీ సిక్స్?తో? టెస్టు కెరీర్?లో ఏడో సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో పంత్ ఓ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్లో భారత్ నుంచి అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డు కొట్టాడు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (6)ని అధిగమించాడు. ఈ లిస్ట్?లో మాజీ ప్లేయర్ వృద్ధిమాన్ సాహ (3) మూడో స్థానంలో ఉన్నాడు. కాగా, పంత్ సాధించిన ఏడు సెంచరీల్లో ఐదు శతకాలు వీదేశీ పిచ్?లపైనే సాధించినవే కావడం విశేషం. ఇందులో లండన్, సిడ్నీ, కేప్?టౌన్, బిర్మింగమ్, హెడింగ్లీ మైదానాల్లో పంత్ సెంచరీలు చేశారు. మిగిలిన రెండింట్లో ఒకటి అహ్మదాబాద్?లో సాధించగా, మరొకటి చెన్నైలో బాదాడు.

పంత్ టెస్టు సెంచరీల లిస్ట్

114 – ఇంగ్లాండ్ – ది ఓవల్ (2018)

159లి – ఆస్ట్రేలియా (2019)

101 – ఇంగ్లాండ్ – అహ్మదాబాద్ (2021)

100లి – దక్షిణాఫ్రికా – కేప్ టౌన్ (2022)

146 – ఇంగ్లాండ్ – బర్మింగ్ హామ్ (2022)

109 – బంగ్లాదేశ్ – చెన్నై (2024)

105లి – ఇంగ్లాండ్ – లీడ్స్ (2025)

మరోవైపు, కెప్టెన్? గిల్?తో రెండో రోజు బ్యాటింగ్?ను పంత్ ఘనంగా ప్రారంభించాడు. 127 వ్యక్తిగత స్కోర్?తో బ్యాటింగ్ కొనసాగించిన గిల్, రెండో రోజు మరో 20 రన్స్? చేశాడు. జట్టు స్కోర్ 430 వద్ద గిల్ (147) ఔటయ్యాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్?కు 209 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (0) నాలుగు బంతులు ఆడి పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన మెల్?బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్?లో 37 బంతులు ఎదుర్కొన్న పంత్ 26 పరుగులు చేసి బోలాండ్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్?లో క్రీజులో నిర్లక్ష్యంగా ఆడతూ అనవసరంగా వికెట్ సమర్పించాడని విమర్శలు వచ్చాయి. దీంతో అతడిపై టీమ్ఇండియా మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు. 'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్! అక్కడ ఇద్దరు ఫీల్డర్లు ఉన్నారు. అయినా నువ్వు అదే



షాట్ ఎంచుకున్నావు. అంతకుముందు కూడా ఇలాగే ఆడావు. కానీ అక్కడ అప్పుడు ఎవరూ లేరు. ఆ తర్వాత ఫీల్డింగ్ చూసుకోవాల్సింది. నువ్వు డీప్ థర్డ్ మేన్ వద్ద క్యాచ్ అయ్యావు. భారత్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నువ్వు ఆ షాట్ ఆడాల్సింది కాదు. పరిస్థితులను అర్థం చేసుకుని ఆడడం ముఖ్యం. ఇది నీ నేచురల్ గేమ్ అని చెప్పకు. ఐయామ్ సారీ, ఇది నీ నేచురల్ గేమ్ అస్సలు కాదు. నువ్వు ఎంచుకున్నది అత్యంత తెలివితక్కువ షాట్. అది నీ జట్టును మరింత దెబ్బతిసింది' అని గావస్కర్ అన్నాడు. కాగా, తాజా మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్?లోనే తన ప్రదర్శనతో ఆకట్టుకోవడంతో గావస్కర్ అతడిని మెచ్చుకున్నాడు. స్టుపిడ్ అన్న తన వ్యాఖ్యలతో యూ టర్న్ తీసుకున్నాడు. తాజాగా పంత్? సూపర్ అంటూ గావస్కర్ మెచ్చుకున్నాడు. దీంతో ఎవరితోనైతే స్టుపిడ్ అనిపించుకున్నాడో, వాళ్లతోనే సూపర్ అంటూ మెచ్చుకునేలా ఆడాడని పంత్?పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.




# తొలి డైమండ్ లీట్ టైటిల్ గెలుచుకున్న నీరజ్ చోప్రా

**అక్షిత ప్రతినిధి :**

రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత, భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా శుక్రవారం పారిస్ డైమండ్ లీగ్ లో జర్మనీకి చెందిన జులియన్ వెబర్ ను ఓడించి రెండేళ్ల తర్వాత తన తొలి డైమండ్ లీట్ టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్ చోప్రా. అంతకుముందు నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ లో వరుసగా రెండు సార్లు రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తన మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన త్రోతో 88.16 మీటర్ల దూరం జూవెలిన్ ను విసిరి టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్. రెండో ప్రయత్నంలోనూ 85.10 మీటర్లు విసిరాడు. దీని తర్వాత తదుపరి మూడు త్రోలు ఫౌల్స్ అయ్యాయి. చివరి ప్రయత్నంలో నీరజ్ చోప్రా 82.89 మీటర్ల దూరాన్ని ప్రయాణించాడు. పారిస్ డైమండ్ లీగ్ లో నీరజ్ చోప్రాకు ఇది మొదటి విజయం. నీరజ్ చోప్రా 2017లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్ గా ఇక్కడ పాల్గొన్నాడు. ఆ సయమంలో 5వ స్థానంలో నిలిచాడు. మొదటి రౌండ్‌లో నీరజ్ చోప్రా అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత వెబర్ (87.88 మీటర్లు) ట్రినిడాడ్, టొబాగోకు చెందిన కెషోర్న్ వాల్కాట్ (80.94 మీటర్లు) ఉన్నారు. రెండవ రౌండ్‌లో వెబర్ 86.20 మీటర్లు విసిరాడు. నీరజ్ 85.10 మీటర్లు విసిరాడు. వాల్కాట్ కొద్దిగా మెరుగుపడి 81.66 మీటర్లకు చేరుకున్నాడు. అయితే, నీరజ్ మొదటి త్రో అత్యుత్తమమని నిరూపించాడు. మూడవ రౌండ్‌లో, బ్రెజిల్‌కు చెందిన డా సిల్వా 86.62 మీటర్లు విసిరి పోటీలో తన ఉనికిని చాటుకున్నాడు. అంతకుముందు, పోలాండ్‌లో జరిగిన జానస్జ్ కుసోజిన్స్కి మెమోరియల్ మీట్‌లో పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా 84.14 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్ అంతటా నీరజ్ లయలో కనిపించలేదు. చాలా ఫౌల్ త్రోలు జరిగాయి. ఈ సీజన్‌లో ఇది అతనికి మూడవ పతకం. కానీ దోహా డైమండ్ లీగ్‌లో తన ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. ఆ సమయంలో, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 86.12 మీటర్లు జావెలిన్ విసిరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు.

# చిన్న వ్యాపారవేత్తలకు వాహన ఫైనాన్సింగ్ సులభతరం

## మహావీర్ ఫైనాన్స్ రూ. 200 కోట్ల నిధుల సేకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వాడిన వాణిజ్య మరియు ప్రయాణిక వాహనాల రుణాల్లో నైపుణ్యం కలిగిన చెన్నై కేంద్రంగా ఉన్న ప్రముఖ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మహావీర్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్, ?200 కోట్ల నిధులను సమీకరించినట్లు ఈ రోజు ప్రకటించింది. ఈ రౌండ్‌కి ఎలేవేషన్ కాపిటల్ నాయకత్వం వహించగా, ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు అయిన బనియన్ ఫైనాన్స్, ఫస్ట్ బ్రిడ్జి కాపిటల్ ఇందులో పాల్గొన్నారు. ఈ పెట్టుబడి మహావీర్ ఫైనాన్స్ బలమైన వ్యాపార నమూనా, నైపుణ్యాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపుతుందని మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ అన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల్లో 80కి పైగా బ్రాంచ్‌లు నిర్వహిస్తూ, 20,000ం యాక్టివ్ కస్టమర్లకు సేవలు అందిస్తోందన్నారు. ఈ పెట్టుబడి సహాయంతో సంస్థ దక్షిణ భారతదేశంలోని తన బలమైన మార్కెట్లలో ఆధిపత్యాన్ని బలపరచడం, సాంకేతిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం సంస్థ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల్లో 80కి పైగా బ్రాంచ్‌లు నిర్వహిస్తూ, 20,000ం యాక్టివ్ కస్టమర్లకు సేవలు అందిస్తోంది. దీన్ని సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ నేతృత్వం వహిస్తున్నారు. సిఇఓ దీపక్ దూగర్ మాట్లాడుతూ "భారతదేశంలో బ్యాంకింగ్ సేవలు అందని వర్గాలకు నాలుగు దశాబ్దాలుగా మేము అందించిన సేవలకు ఇది గుర్తింపుగా భావిస్తున్నాం. సిఎఫ్ఓ ప్రవీణ్ దూగర్ మాట్లాడుతూ చిన్న వ్యాపారాలు మరియు మొదటి సారి వాహనం కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను మేము శక్తివంతంగా తయారుచేయడమే మా ప్రధాన లక్ష్యం." ఎలేవేషన్ కాపిటల్ భాగస్వామి మృదుల? అరోరా మాట్లాడుతూ "భారతదేశంలో ఫైనాన్షియల్ సర్వీసుల ప్రాప్తిని విస్తరించడం చిన్న రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ల అవసరాలను అవగతం చేసుకోవడం లక్ష్యమన్నారు. సంస్థ 40కి పైగా రుణదాతలతో సంబంధాలను ఏర్పరచుకుందని తాము విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ఫేస్‌బుక్‌లో ఇక వీడియోలన్నీ రీల్స్ ఫార్మాట్‌లోనే..!

### ప్రకటించిన మెటా కంపెనీ..!

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఫేస్‌బుక్ వీడియో షేరింగ్ విధానంలో కీలక మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఫేస్‌బుక్‌లపై అప్‌లోడ్ చేయనున్న వీడియోలన్నీ ఇకపై రీల్స్ ఫార్మాట్‌లో మాత్రమే అప్‌డేట్ అవుతాయని ప్రకటించింది. చిన్న వీడియో అయినా, లెన్త్ వీడియో అయినా రీల్స్ ఫార్మాట్‌లోనే పబ్లిష్ అవుతాయని స్పష్టం చేసింది. యూజర్లు వీడియో కంటెంట్‌ను ఎలా సృష్టించాలో.. చూసే విధానాన్ని పూర్తిగా మార్చే దిశలో ఈ మార్పు చేసింది. ప్రస్తుతం యూజర్లు వీడియోను రీల్‌గా పోస్ట్ చేయాలనుకుంటున్నారా? సాధారణ వీడియో పోస్ట్‌గా చేయాలనుకు ంటున్నారా? అని నిర్ణయించుకునే అవకాశం ఉంది. రెండింటికీ వేర్వేరు ఎడిటింగ్ టూల్స్ ఉన్నాయి. కానీ, ప్రస్తుతం మెటా నిర్ణయం తర్వాత రీల్స్.. సాధారణ వీడియో పోస్ట్ మధ్య తేడా ముగియనున్నది. ఇకపై వీడియోలన్నీ స్పెషల్ సిస్టమ్ ద్వారా నిర్వహిస్తారు. ఇందులో రీల్ వ్యవధి, ఫార్మాట్‌లపై పరిమితులు తొలగించనున్నారు. ఇప్పటి వరకు ఫేస్‌బుక్‌లో రీల్స్ నిలువగా.. తక్కువ వ్యవధి మాత్రమే ఉండేది. ఇకపై లాంగ్ లెన్త్ వీడియోలు సైతం అప్‌లోడ్ చేసే వీలు కలుగనున్నది. దాంతో పాటు గోప్యతా సెట్టింగ్స్, పబ్లిషింగ్ కంట్రోల్స్ సైతం మార్పులుంటాయని తెలిపింది. ఫీడ్, రీల్స్ రెండింటికీ ఆడియన్స్ సెట్టింగ్స్ ఒకేలా ఉంటాయని.. యూజర్లు ఎంచుకున్న ప్రైవసీ సెట్టింగ్స్ అన్ని వీడియో కంటెంట్‌కు వర్తిస్తాయని మెటా కంపెనీ పేర్కొంటున్నది. ఈ కొత్త సిస్టమ్ అమలులోకి వచ్చిన తర్వాత.. యూజర్లు తమ ప్రైవసీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవాలని.. అవసరమైన మార్పులు చేసుకోవాలనే నోటిఫికేషన్ వస్తుందని.. ఈ సమయంలోనే సమీక్షించుకొని.. అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించింది. దాంతో వీడియోలు చూపించాలనుకుంటున్న ఆడియన్స్‌కు మాత్రమే చేరుతాయని.. అది ఫ్రెండ్స్ అయినా.. ఏదైనా గ్రూప్ అయినా.. జనరల్ ఆడియన్స్ అయినా అని చెప్పింది.

# ఉద్యమ వేగుచుక్కకు దక్కిన అరుదైన గౌరవం...

## విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం...

## సిపిఐ మండల కార్యదర్శిగా నూతనంగా ఎన్నిక...





దామరచర్ల, అక్షిత న్యూస్ :
సమాజంలో వందేళ్లుగా ఓట్లు, సీట్లు,అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అది నేటికీ బలమైన శక్తిగా ముందుకు సాగుతున్నటువంటి పార్టీ దానిని నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పిస్తుంది అనడంలో సందేహమే లేదు. అందులో భాగంగా శుక్రవారం దామరచర్లలో జరిగిన 9 వ మండల మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వరులు పోలేపల్లి ఉదయ్ కుమార్ ను మండల నూతన కార్యదర్శిగా నియామకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పోలేపల్లి ఉదయ్ కుమార్ విద్యార్థి స్థాయి నుంచి ఉద్యమం మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి సైదమ్మ గురువయ్య(లేట్) ఏకైక కుమారుడు పోలేపల్లి ఉదయ్ కుమార్. తన విద్యార్థి దశ నుండి గ్రామంలో భూసములను పెత్తందారులను సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని తెలిసిన వెంటనే అక్కడ ప్రత్యక్షమై ఎక్కడికక్కడే ప్రశ్నించేవారు. గ్రామాలలో పేద ప్రజలను చైతన్యం చేసేందుకు తన వంతు కృషి చేశారు. 2005 సంవత్సరంలో ఏ ఐ ఎస్ ఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సమస్యలపై విరామం లేకుండా పోరాటం చేశారు.ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు ఇంత ఉద్యమ స్ఫూర్తి పేద ప్రజల పక్షాన పోరాడాలని పేద ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారాణికి సమరశీల పోరాటాలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఏకైక దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మాజీ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, నాతోటి మండల సహాయ కార్యదర్శి ధనావత్ శాంతామ్మ, సీనియర్ కామ్రేడ్ జమ్ముల కోటయ్య, నూతన మండల కార్యవర్గ సభ్యులు పేరుపొంగు లక్ష్మయ్య,కోట బాబు,రవి,డి నిర్మల, తోట బాలు కోట అనపూర్ణ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు తాను నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో యోగా అవగాహన సదస్సు..





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొండాపూర్ బి బ్లాక్ లో గల శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా ఆధ్వర్యంలో ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీ.వీ సింధు యోగా శిక్షకులు రాజు సమక్షంలో విద్యార్థి,విద్యార్థినులకు యోగా యొక్క ప్రాధాన్యతను , ఆరోగ్యంవంతంగా ఉండడానికి ప్రతి రోజూ యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే పిల్లల చేత యోగాసనాలు వేయించి వాటి వల్ల కలిగే మానవాళి కి కలిగే లాభాలను సవివరంగా తెలియజేశారు. స్కూలు యాజమాన్యం యోగా శిక్షకుడు రాజు ను సత్కరించి ధన్యవాదములు తెలిపారు.

# మాదిగదండోరా జెండా అణగారిన వర్గాలకు అండ

## జూలై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ





అక్షిత న్యూస్, వేములపల్లి:

78 యేండ్ల స్వతంత్ర భారత దేశ చరిత్రలో 30 ఏళ్లు సజీవం గా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడి న ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నా రు.శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని హరిజన వాడ లోని కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్నరని ఆ తరువాత మాదిగసమాజానికి ఎనలేని దైర్యంకలిగిందన్నారు. ఆ దైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారనిన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లోవెనుకబడిపోయారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళ రాజీలేని పోరాటం కొనసా గిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు దక్కాయన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించు కున్న రిజర్వేషన్ ఫలాలను మాదిగ విద్యార్థులు నిరుద్యో గులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లోఅభివృద్ధిలోకిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు , వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు తది తర ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందన్నారు .మాదిగ దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేసి సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, అడవిదేవులపల్లి ఇన్చార్జి సందాల మాధు మాదిగ , ఎమ్మార్పీఎస్ దామరచర్ల మండల ఇన్చార్జి కలకొండ హరీష్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్టల సందీప్ మాదిగ , వల్లపుదాసు నాగయ్య మాదిగ , ఇరుగు ఎల్లయ్య మాదిగ , పుట్టల మధు తదితరులు పాల్గొన్నారు.

# సన్రైజ్ వెస్ట్ జోన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

## అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు



కోదాడ అక్షిత ప్రతినిధి



శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బైపాస్ గ్రౌండ్ నందు వైద్యులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అనేక దీర్ఘకాలిక వ్యాధులనుండి బయటపడతామని ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దివ్య ఔషధంలా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు మేకల రాజారావు 25 రకాల యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఇవన్టి ప్రసాద్, కొత్త మాసు జనార్దన్, అంకతి మధుసూదన్, షాకీర్ పాషా, రిటైర్డ్ టీచర్ సట్టు నాగేశ్వరరావు, వీరయ్య, గద్దె రఘు, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, గద్దె వెంకటేశ్వరరావు, అనురాధ, లావణ్య, మీనాక్షి, మేకల రాజారావు, షేక్ రహీం, పత్తిపాక జనార్ధన్, కట్ట సతీష్, గురు స్వామి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏకల్ అభియాన్ పాఠశాలలో ఘనంగా యోగ డే

చేర్యాల, అక్షిత ప్రతినిధి: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హన్మకొండ అంచల్, చేర్యాల సంచ్, ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో నాగపురి, కడవేరుగు గ్రామాల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆకునూరు గ్రామ ఏకల్ అభియాన్ పాఠశాలలో ఘనంగా యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ మహిళా సమితి సెక్రటరీ అనిత కేడియా, వనయాత్ర సెక్రటరీ రమ అగర్వాల్, నూతన సమితి సభ్యులు మీనా కేడియా మరియు చేర్యాల సంచ్ సమితి ప్రధాన కార్యదర్శి సుధాకర్ జి, ఉపాధ్యక్షులు శేఖర్, సమితి సభ్యులు రవీందర్, జెడ్ సౌత్ భారత్ ఈ.జి.ఎస్. రాఘవేంద్ర జి, చేర్యాల సంచ్ ప్రముఖ్ పోలోజ్ శ్రీలత, జనగామ సంచ్ ప్రముఖ్ విష్ణు కుమార్, గ్రామ మాతాజీ తాటికొండ శ్రీలత, గ్రామ మహిళా సమితి సభ్యులు తాటికొండ ఉమా రాణి, గ్రామ ప్రముఖ్ తాడెం యాదగిరి, గ్రామ స్నేహ పరివార్ వి. దేవదాస్, శ్రీనివాస్, మరియు నరసింహ చారి, శ్రీధర్ చారి పాల్గొన్నారు.




# వేదిక ఫంక్షన్ హాల్ లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు..





మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక పరిధి బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయం ఆరోగ్య భారత నిర్మాణం ప్రతి వ్యక్తి తన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఉరుకులు పరుగుల జీవితంలో వత్తిడికి గురై గుండెపోటు,పక్షవాతం ఇతర అనారోగ్యం సమస్యలతో అర్ధాంతరంగ ప్రాణాలు కోల్పోతున్నారు ప్రస్తుతం వాతావరణంలో మార్పులు బయట దొరికే కలుషిత ఆహారానికి దూరంగా ఉంటూ ఎన్ని పనులు ఉన్నా కచ్చితంగా కనీసం ప్రతి రోజు ఒక గంట యోగా వ్యాయమానికి సమయం ఇవ్వాలి అప్పుడే కుటుంబంలో అందరు ఆరోగ్యం గా ఉంటారు తద్వారా దేశం సంపూర్ణ ఆరోగ్య దేశంగా బాసిల్లుతుందన్నారు యోగ మనకు మనం ఎవ్వరం ఒకరం చేసుకోలేము కావున గురువు సమక్షంలో చేస్తేనే ఉత్తమ ఫలితం వస్తుంది ప్రతి రోజు దుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట్, డి పోచంపల్లి, దుండిగల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ సంస్థ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది యోగ టీచర్లు కూడా అందుబాటులో ఉంటార ని అన్నారు. ఈ.కార్యక్రమం లో పతంజలి యోగ శిక్షక్ బత్తిని కిషన్ గౌడ్ ప్రోటోకాల్ ఆసనాలు వాటి విశిష్టత గురించి తెలియజేశారు బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేష్వర్ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రావ్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, రామచంద్రరెడ్డి, గోనె మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి, దమ్మగారి సీతారాం రెడ్డి, భాను గౌడ్,డి ప్రభాకర్ రెడ్డి నర్సింహా చారి,మధు గౌడ్, మధు, ఆకుల విజయ్, శ్రీకాంత్, ఎస్ లత,వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాల్ని నిర్మిద్దాం

## -ఎస్ డబ్ల్యు ఎఫ్ ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు







ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐక్య పోరాటాలు నిర్మిద్దామని గత అనుభవాలతో జేఏసీల నిర్మాణంలో భాగస్వామ్యం అవుదామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి వివిఎస్ రావు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్ యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్)లో వీరాంజనేయులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభాకర్ అధ్యక్షవర్గంగా ఏర్పాటైన ప్రతినిధుల సభలో వివిఎస్ రావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.అన్ని రీజియన్ ల నుండి ప్రతినిధులు నివేదిక పై చర్చల్లో పాల్గొన్నారు.ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో వస్తున్న సమస్యలపై రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టగా ఖమ్మం రీజియన్ నుండి బాణాల రాంబాబు బలపరుస్తూ మాట్లాడారు.ఆర్టీసీలో మహిళా సమస్యలు పరిష్కరించాలని డిపోలలో పని ప్రదేశాల్లో వారికి కనీస వసతులు కల్పించాలని సరిత తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఉపేంద్రాచారి తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.రెండు తీర్మానాలను మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించారు.ప్రతినిధుల సభలో ముందుగా రాష్ట్ర కార్యదర్శి జల్లా పద్మావతి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రతినిధులు మనం పాటించి అమరులకు నివాళు లర్పించారు. ప్రతినిధుల సభ చర్చలలో ఖమ్మం రీజియన్ నుండి రాంబాబు నల్గొండ నుండి నరసింహ వరంగల్ నుండి ఉపేంద్రాచారి కరీంనగర్ నుండి రాపల్లి రాజయ్య మహబూబ్ నగర్ నుండి గోపాల్ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com








# ఈ హీరోయిన్ జీవితంలోను లవ్ బ్రేకప్..

ఈ మధ్య చాలా మంది హీరోయిన్స్ తమ జీవితంలో జరిగిన కొన్ని విషయాలని నిర్మొహమాటంగా భయటపెట్టేస్తున్నారు. తాజాగా తెలుగమ్మాయి అనన్య నాగళ్ల తన లవ్ బ్రేకప్ గురించి చెప్పి అందరు అవాకయ్యేలా చేసింది.అలానే తన కెరీర్ పరంగా ఒడిదుడుకులు, సవాళ్లను స్వీకరించడం అలవాటు చేసుకున్నానని తెలియజేసింది. ప్రశంసలతోపాటు విమర్శలను సైతం తట్టుకున్నానంటూ పేర్కొంది. అయితే జీవితంలో ప్రేమలో విఫలమైనప్పుడు మాత్రం చాలా బాధ పడ్డట్టు చెప్పిన అనన్య నాగళ్ల.. ఆ బాధను తట్టుకోలేకపోయానని అన్నారు. సినిమాల్లోకి వచ్చిన కొద్ది కాలానికే బ్రేకప్ జరిగింది. అది నా జీవితాన్ని రెండేళ్ల పాటు వెంటాడింది అని చెప్పింది.ఆ సమయంలో నా బాధని ఎవరితోనూ చెప్పుకోలేకపోయాను. రాత్రిళ్లు మౌనంగా ఏడ్చేదాన్ని. కానీ ఉదయం లేవగానే నా బాధను మరిచి జిమ్‌కు వెళ్లే దానిని. ఇక షూటింగ్‌కి వెళ్లినప్పుడు కారవ్యాన్‌లోకి వెళ్లి ఏడ్చే దానిని. ఆ తర్వాత ఏమి జరగనట్టు కెమెరా ముందుకు వచ్చే దానిని. ఈ విషయం ఎవరితో పంచుకోలేదు. కేవలం నా స్నేహితులకి మాత్రమే తెలుసు. నా వ్యక్తిగత జీవితంలోని సమస్యల ప్రభావం నా పని మీద పడకుండా జాగ్రత్తపడ్డాను అని అనన్య వివరించారు. ఇక తెలుగులో 100 సినిమాల్లో 20 శాతం మాత్రమే తెలుగమ్మాయిలకి ఛాన్స్‌లు వస్తున్నాయి.. ఇక్కడ 20% అవకాశాలు మాత్రమే ఉన్నాయి కదా అని, తమిళం మలయాళం కన్నడ హిందీ ఇండస్ట్రీలకి వెళితే 80% అవకాశాలు వాళ్లు స్థానిక అమ్మాయిలకి ఇస్తారు.. మనకి 20 శాతమే ఇస్తారు.



## బ్రేకప్ కహానీ..

తెలుగమ్మాయి అనన్య నాగళ్ల మంచి నటి మాత్రమే కాదు, మంచి మనసున్న అమ్మాయి కూడా. తన సంపాదనలో ఎంతో కొంత చారిటీలకే ఖర్చు చేస్తూవుంటుంది. మల్లేశం, వకీల్‌సాబ్, పొట్టేల్ చిత్రాల ద్వారా టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపును సాధించింది అనన్య నాగళ్ల. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన తొలిప్రేమ బ్రేకప్ విశేషాలను అనన్య నాగళ్ల పంచుకున్నది. 'కెరీర్‌లో పొగడ్తలు, తెగడ్తలు సహజం. అన్నింటినీ అలవాటు చేసుకున్నా. కానీ వ్యక్తిగత జీవితంలో ప్రేమ విఫలమైనప్పుడు మాత్రం బాధ భరించలేకపోయా. నేను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన కొంత కాలానికే నాకు బ్రేకప్ అయ్యింది. రెండేళ్ల పాటు మనసులో ముల్లులా ఆ బాధ గుచ్చుకుంటూనే ఉంది. అయితే.. వర్క్‌పై మాత్రం ఆ ప్రభావం పడనిచ్చేదాన్ని కాదు. రాత్రంతా ఏడ్చేదాన్ని. ఉదయాన్నే జిమ్‌కెళ్లిపోయేదాన్ని. షూటింగ్ టైమ్‌లో కారవాన్‌లో ఏడ్చేదాన్ని. షాట్ అవ్వగానే ఏం జరగనట్టు బయటకొచ్చేదాన్ని. ఈ విషయం ఇప్పటివరకూ ఇంట్లోవాళ్లకు కూడా తెలియదు. స్నేహితులకు మాత్రమే తెలుసు.' అంటూ చెప్పుకొచ్చింది అనన్య నాగళ్ల.



# దెయ్యాలను నేను పెళ్లాడను

తెలుగులో రెండుమూడేళ్ల క్రితమే ఆఫర్లు వచ్చినా.. సాలిడ్ ఎంట్రీ కోసం ఇన్నాళ్లూ ఆలస్యం చేస్తూ వచ్చింది మలయాళమందారం మాళవిక మోహనన్. ఎట్టకేలకు ప్రభాస్ హీరోగా రూపొందుతున్న 'ది రాజాసాబ్' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్నది ఈ అందాలభామ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే మాళవిక మోహనన్.. తన అందమైన ఫొటోలను ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఆ ఫొటోలను చూసిన అభిమానులు రొమాంటిగ్గా స్పందిస్తుంటారు.రీసెంట్‌గా అభిమానులతో తాను జరిపిన ఓ చిట్‌చాట్‌లో మాళవికను ఓ అభిమాని 'నన్ను పెళ్లాడవచ్చుకదా..' అనడిగాడు.. దానికి ఆమె స్పందిస్తూ.. 'నాకు దెయ్యాలంటే భయం.. దెయ్యాలను నేను పెళ్లాడను' అని సమాధానమిచ్చింది. తనలా ఎందుకు స్పందించిందా! అని అందరూ జుట్టు పీక్కున్నారు. తీరా చూస్తే.. ఆ అభిమాని తన అకౌంట్‌కి తన పేరును కాకుండా 'ఘోస్ట్' అని పేరు పెట్టుకున్నాడు.

# సూర్య కరుప్పు

సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నారు తమిళ స్టార్ హీరో సూర్య. అందుకోసం కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ముందుకెళ్తున్నారు సూర్య. తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం ఇటీవలే సెట్స్ మీదకు వెళ్లింది. దీనికంటే ముందుగా ఆయన 'కరుప్పు' అనే సినిమా చేస్తున్నారు. ప్యాచ్‌వర్క్ మినహా ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకుడు.ఆర్జే బాలాజీ పుట్టిన రోజు సందర్భంగా అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తూ టైటిల్ పోస్టర్‌ని మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. అమ్మవారి నేపథ్యంలో కత్తి పట్టి ఫెరోషియస్ లుక్‌లో ఉన్న సూర్యను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. సూర్య 45వ చిత్రంగా ఈ సినిమా రూపొందుతున్నది. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాయి అభ్యంకర్, నిర్మాతలు: ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు, నిర్మాణం: డ్రీమ్ వారియర్ పిక్చర్స్



# రజనీకాంత్ కొత్త చిత్రం?

ఓ సినిమా సెట్స్‌పై ఉండగానే మరో సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేస్తున్నారు సూపర్‌స్టార్. ఇటీవలే ఆయన లోకేష్ కనకరాజ్ డైరెక్షన్‌లో 'కూలీ' పూర్తి చేశారు. ప్రస్తుతం 'జైలర్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయ్యేలోపే కొత్త చిత్రానికి రంగం సిద్ధ చేసే పనిలో ఉన్నారు తలైవా. తాజా సమాచారం ప్రకారం హెచ్.వినోద్ దర్శకత్వంలో రజనీకాంత్ ఓ సినిమాకు అంగీకరించారని తెలిసింది.ప్రస్తుతం ఈ దర్శకుడు దళపతి విజయ్‌తో 'జననాయగన్' చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇది పూర్తయ్యాక రజనీకాంత్‌తో ఆయన సినిమా ఉంటుందట. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్ట్ దాదాపు ఖరారైనట్లేనని చెన్నై సినీ వర్గాల టాక్. అదే సమయంలో ధనుష్‌తో కూడా హెచ్.వినోద్ ఓ సినిమా ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలొస్తున్నాయి. మరి ఇద్దరు స్టార్స్‌లో ఎవరితో సినిమా చేస్తారనే విషయంలో మరికొద్ది రోజుల్లో స్పష్టత వస్తుందంటున్నారు.



# హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం.. చెట్టు కట్టేసి చితక్కొట్టిన వైనం

### పథకం ప్రకారమే హత్య చేశారంటూ బంధువుల ఆరోపణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




వివాహేతర సంబంధంతో ఓ వ్యక్తిని చెట్టుకు కట్టేసి చితక్కొట్టిన దారుణ హత్య చేసిన సంఘటన నకిరేకల్ మండలం నోముల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నోముల గ్రామానికి చెందిన నర్సింగ్ జానయ్య (34) అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. కొన్ని ఏళ్ల నుంచి వివాహేతర సంబంధం కొనసాగుతున్నది. గతంలో జానయ్య పై కేసు నమోదు అయినట్లు పోలీసులు చెబుతున్నారు. అయిన వీరి మధ్యలో ప్రవర్తన మారకపోవడంతో శుక్రవారం జానయ్యను అదే గ్రామానికి చెందిన నాగరాజు ధనలక్ష్మిలు జానయ్యను చెట్టు కట్టేసి కళ్లల్లో కారం చల్లి మర్మాంగాలపై కట్టేతో కొట్టి రక్తాలు చిందే వరకు స్పృహ కోల్పోయే వరకు చితక్కొట్టి దారుణ హత్య చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో భయాందోళనకు గురి చేసింది.గ్రామస్తులు ఎవరు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఆ బంధువులకు చెప్పడంతో వారు వచ్చి చెట్టు కట్టేసిన జానయ్య ను విడిపించారు. అంబులెన్సులో నకిరేకల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి జానయ్యను తరలించారు. ప్రథమ చికిత్స చేసి కండిషన్ సీరియస్ ఉండడంతో నల్లగొండ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయగా నల్గొండకు తీసుకు వెళుతున్న సమయంలో మార్గమధ్యలో జానయ్య మరణించారు. వారి బంధువులు శోకసముద్రంలో ఉన్నారు. ఆస్తుల కోసం, డబ్బుల కోసమే, పక్కా ప్రణాళిక ప్రకారమే జానయ్యను హత్య చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు.వారి తల్లి నర్సింగ్ ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నకిరేకల్ పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. అన్ని కోణాల్లో విచారణ చేసి పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

# డిండి కేజీబీవీ పాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు



**డిండి, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిండి మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమనికి ఐసిడిఎస్ కె రమణ వచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్, మిషిన్ వాత్సల్య, వ్యక్తిగత పరిశుభ్రత, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ మొబైల్ వాడడం వల్ల ఎన్నో నష్టాలు ఉంటాయని ఆమె విద్యార్థులకు వివరించారు విద్యార్థులపై చిన్న పిల్లలపై లైంగిక నేరాలు రక్షణ ఫోక్స్ చట్టం, అనేక చట్టాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయురాలు పావని, ఏఎన్ఎం రుక్సనా, అంగన్వాడీ టీచర్లు బల్మూల చంద్రకళ, సత్యవాణి, సరస్వతి, పద్మ , భాగ్యమ్మ, కస్తూర్బా ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి :**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. అడ్డగూడూర్ మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల 4వ మహాసభలు సోలిపురం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సిపిఐ జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ అని స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమం నడిపి అలాగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన చరిత్ర గల పార్టీ సిపిఐ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి గారు బోలగాని సత్యనారాయణ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య గారు ఉప్పల ముత్యాలు జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ ,చలిగంజి వీరస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న జిల్లా రైతు సంఘం నాయకులు చెడిపల్లి రవీందర్ బనగా సుదర్శన్ రెడ్డి సోలిపురం నాగిరెడ్డి చుక్క సామయ్య చెడె నాగేష్ చేడ సుందరయ్య ,శీలం వెంకన్న పోగుల కనకయ్య, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

యోగా సాధనతో శారీరకంగా మానసికంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక నాంపల్లి గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మనస్సు శరీరం మధ్య సమతుల్యత ఉంటుందని యోగాను మించిన ఔషధం లేదని అన్నారు. విద్యార్థులకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుందని ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవచ్చు అన్నారు. ప్రతి దినం ఉదయం సాయంత్రం వేళలో యోగా చేయడం వలన యోగాతో మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని రక్తపోటును తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని ఆందోళన తగ్గిస్తుందన్నారు. దీర్ఘకాలిక వెన్ను నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్‌కు పొంగులేటి రాక

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ




**నకిరేకల్, అక్షిత ప్రతినిధి :**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకరికల్ పర్యటనపై శనివారం ఆమె నకరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాట్ల పై స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం తో కలిసి పర్యవేక్షించారు. సుమారు 3000 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు పంపిణీ చేయనున్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి అవసరమైన వేదిక, టెంట్లు, షామియానా, తాగునీరు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. మంత్రి పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మంత్రి ఆదివారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు నకిరేకల్ చేరుకొని మినీ స్టేడియంలో నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు అవుతారని, అనంతరం 2 గంటలకు నకిరేకల్ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి నకిరేకల్ పర్యటన దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులందరూ వారి వారి విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, నకిరేకల్ తహసిల్దార్,మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు..

**అక్షిత ప్రతినిధి :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లో ఉషోదయ టవర్స్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఉద్యమ కారుల వేదిక కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల అశోక్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ కలలు కన్న తెలంగాణ ఉద్యమ కోసం మరో పోరాటం చేయవలసిన అవసరం ఉందని. అన్నారు. మరో ఉద్యమకారుడు ఎస్. నరసింహులు మాట్లాడుతూ. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి కోసం మరో పోరాటం అవసరమన్న ఆచార్య జయశంకర్ సార్ చెప్పిన మాటలు ఇప్పటికీ ఉద్యమకారుల మర్చిపోలేదన్నారు రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద ప్రజల బతుకు బాగుపడుతుందని ఎన్నో కలలు కన్నాము కానీ ఏ ఒక్కకాల పేదవాడికి న్యాయం జరగలేదు రాష్ట్రాన్ని పాలించే నాయకులు కోట్లు సంపాదించారు పేదలు కట్టిన టాక్స్ డబ్బులతో ఎన్నో అభివృద్ధి పనులు చేయొచ్చు కానీ అలా చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేస్తూ ప్రజలపై భారాలు మోపుతు.ఉన్నారు చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవు ఉపాధి లేదు పాలిచ్చే ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోకపోవడం లేదు ఇతర రాష్ట్రాల వారికి కాంట్రాక్టర్లు ఉద్యోగాలు ఇస్తున్నారు తెలంగాణ ప్రజలు ఏ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యువతకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి ఎర్ర వీరన్న ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు..

# కోమటికుంట గ్రామానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు



**లింగాల జూన్ 21,(అక్షిత న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలో కోమటికుంట, దత్తారం, శాయిన్ పేట గ్రామాలకు ఉదయం 8 గంటల సమయానికి బస్సు ప్రతినిత్యం వచ్చేది గత విద్యా సంవత్సరం పూర్తి అయిన తర్వాత బస్సు రావడం బంద్ అయింది . మళ్లీ 2025 -2026 విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రజులు పూర్తి వచ్చిన ఇప్పటివరకు గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు విద్యార్థులు ప్రతిరోజు రెండు కిలోమీటర్ల కాలినడకతో వెళ్లి బస్సు కోసం వెయిట్ చేయడం జరుగుతుంది . సాయంత్రం సమయంలో మళ్లీ రెండు కిలోమీటర్ల దూరం నుండి నడుచుకుంటే గ్రామానికి చేరుకోవడం జరుగుతుంది విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు తక్షణమే ఈ గ్రామాలకు బస్సు లను పంపాలంటూ అచ్చంపేట డిపో మేనేజర్ ను విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుంది : విస్డం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్

**పర్వతగిరి అక్షిత ప్రతినిధి**

యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని, ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని విస్డం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు యోగా సాధన చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ యోగాతో మనస్సు శరీరం మధ్య సమతుల్యత ఉంటుందని యోగాను మించిన ఔషధం లేదని అన్నారు. విద్యార్థులకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుందని ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చు అని అన్నారు. ప్రతి రోజు యోగా చేయడం వలన మెదడు పనితీరు మెరుగుపడుతుందని, విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని కావున యోగ నిత్యజీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# యోగ తోనే ఆరోగ్యం ఆనందం...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**



శనివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట... శివాలయం లో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో... యోగ నిర్వహించారు. అలాగే నరేంద్ర మోడీ గారి పదకొండ సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి తెలియజేస్తూ... గ్రామంలో ఉన్న ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, బిజెపి మండల కన్వీనర్ గణేష్, నాయకులు రవీంద్ర చారి, వెంకటేష్, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు...




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా దుండిగల్ మున్సిపల్ ఇన్స్టిట్యూషన్స్ నందు యోగ పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, దుండిగల్ జవాన్ క్రాంతి వార్డ్ ఆఫీసర్లు స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# మల్లా రెడ్డి విశ్వవిద్యాపీఠ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోమల్లా రెడ్డి విశ్వవిద్యాపీఠ్ లొ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా.శనివారం ఉదయం ఉత్సాహభరితమైన యోగా సెషన్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, యోగా ప్రాముఖ్యతను ప్రతిదిన జీవితంలో అనుసరించడం వల్ల కలిగే శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్య ఫలితాలపై విశేషంగా ప్రసంగించారుఈ యోగా సెషన్‌లో విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆసనాలు, శ్వాసాప్రమాణ వ్యాయామాలు, ధ్యానం వంటి యోగా అంశాలతో కూడిన కార్యక్రమం సానుకూల శక్తిని ప్రసరింపజేసింది.డా. ప్రీతిరెడ్డి మాట్లాడుతూ, నేటి ఆధునిక జీవనశైలికి వ్యతిరేకంగా యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యోగా అనుసరణను జీవితాంతం కొనసాగించాలన్న నిశ్చయంతో పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఆరోగ్యానికి యోగా" అనే అంశంపై ఓ నిపుణుడు చిన్న ఉపన్యాసాన్ని నిర్వహించారు. యోగాను అనుసరించడం వల్ల శాస్త్రీయంగా కలిగే లాభాలపై వివరించారు. అధ్యాపకులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ యోగా వల్ల ఉత్పాదకత, మానసిక స్పష్టత ఎలా మెరుగైనదైందో వివరించారు. ఉత్సాహంగా పాల్గొన్నవారికి ప్రత్యేకంగా సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి, శారీరక-మానసిక ఆరోగ్యానికి మల్లా రెడ్డి విశ్వవిద్యాపీఠ్ కట్టుబడి ఉన్నదని ప్రతిబింబించింది. విద్యార్థుల జీవితంలో యోగాను భాగంగా మార్చేందుకు విశ్వవిద్యాలయం రెగ్యులర్ సెషన్లు, వర్క్‌షాపులు నిర్వహించనుంది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## చట్టాలపై అవగాహన



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 22 జూన్ 2025 | పేజీలు : 8


# యోగాతో మానసిక ఉల్లాసం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.



వార్త 2లో



## స్మార్ట్ కిడ్జ్‌లో యోగాసనాలతో జోష్

వార్త 8లో



## రాయపోల్ గ్రామంలో ఘనంగా యోగా దినోత్సవం

వార్త 8లో

## 23, 24న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు



వార్త 2లో

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



వార్త 2లో



## స్ఫూర్తి ప్రదాత... జయశంకర్ సర్

వార్త 8లో

# యోగాతో మానసిక ఉల్లాసం




## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని, జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం , శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని



చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. ప్రతినిత్యం వత్తిడులతో గడిపే ఉద్యోగులకు యోగ తప్పనిసరి అని, దీని ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారుజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,తదితరులు మాట్లాడారు .ఈ సందర్భంగా విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించగా, కొంతమంది చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు. ఆర్డీవో అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సిఈఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

నిత్య జీవితంలో ఒత్తిడులను అధిగమించి యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. 11 వ ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లలమర్రిలో ఆయుష్ శాఖ యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు .ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను అలవాటుగా చేసుకోవాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ యోగాదినోత్సవం "యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే థీమ్" తో నిర్వహిస్తున్నట్లు తెలిపారుయోగా ద్వారా మానసిక శారీరక శ్రేయస్సు తో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యం. స్థిరమైన జీవనం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో యోగాను అనుసంధానించడం ఈ థీమ్ యొక్క ముఖ్య లక్ష్యంగా ప్రకటించడం జరిగిందని అన్నారుయోగ అభ్యాసం ద్వారా విద్య శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా, మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును.అలాగే విద్యార్థుల్లో చదువుపై దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుంది.యోగ అభ్యాసం ఉద్యోగుల్లో విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది.నిత్య జీవితంలో యోగా భాగం అయితే, విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో ఉంటారన్నారు. యోగ సాధన ద్వారా మెరుగైన ఆరోగ్యం, చురుకుదనం సాధించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్ర శేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె.కృష్ణ,డి.ఫ్ ఓ సత్యనారాయణ, మహిళా



మరియు శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ) జరీనా, డి.పి.ఓ పార్థ సారథి,డిఅర్ డిఓ నర్సింహులు,ఎల్.డి.ఎం.భాస్కర్, పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్, డి.ఈ ఈ ప్రవీణ్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు సంజయ్, డి.ఎస్. ఓ జి.శ్రీనివాస్, టూరిజం అధికారి శ్రీనివాస్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు విద్యార్థులు, విద్యార్థినులు సిబ్బంది, స్థానిక పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 23, 24న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

## సిపిఎం నేత మల్లేశ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 23, 24న మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లిలో ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్లో సిపిఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి కార్యకర్తల్లో రాజకీయ చైతన్యం తీసుకు రానున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామాలలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచే విధంగా గ్రామంలో కార్యకర్తల కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటే విధంగా ప్రజల్లో చైతన్య%శీ% తీసుకురావాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాపిరెడ్డి, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, దయానంద్ పాల్గొన్నారు.

# డయేరియా నిర్మూలనకు కృషి చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్టాఫ్ ధ డయేరియా కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ హాల్లో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపినారు . ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరినారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ ,సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డి ఆర్ డి సూపరింటెండెంట్ భవాని,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు



# ఆదర్శ పాఠశాలలో మిషన్ వాత్సల్య పథకంపై కిశోర బాలికలకు అవగాహన





**అక్షిత న్యూస్, వేములపల్లి:**


ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో శనివారం మిషన్ వాత్సల్య పథకంపై కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఐసీడిఎస్ సూపర్వైజర్ పరిమి రజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిణి రమణి, వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సుచరితలు పాల్గొని మాట్లాడుతూ బాలికలకు మహిళ చట్టాలపై, బాల్యవివాహాల నిర్మూలాన, ఫోక్సో చట్టం, వ్యక్తిగత పరి శుభ్రత పై, న్యూట్రిషన్,ఫుడ్ తదితర అంశలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సుజాత , ఉపాధ్యా యురాలు చంద్రతో పాటు అంగన్వాడి సూపర్వైజర్లు నాగమణి ,లక్ష్మి ,ఆశ్రిత ఎన్జీఓ కవిత ,హెల్త్ సూపర్వైజర్ శాంతా , ఏఎన్ఎం శైలజ , అంగన్వాడీ టీచర్లు జయమ్మ, శోభారాణి, శశికళ, ఆశా వర్కర్ రాధిక ,కిశోర బాలికలు పాల్గొన్నారు.అనంతరం కిషోర కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# కుక్కడం కేజీబివిలో మిషన్ వాత్సల్య కిషోర బాలికలకు చట్టాలపై అవగాహన

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

కిషోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకొని ధైర్యంగా ముందడుగు వేసి తమ హక్కులను సాధించుకోవాలని ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి సెక్టార్ సూపర్ వైజర్ పరిమి రజిని అన్నారు. మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని వేముల పల్లి మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన మిషన్ వాత్సల్య పథకం అవగాహన సమావేశంలో కిశోర బాలికలకు వివిధ అంశలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ పరిమి రజిని, బయాలజీ ఉపాధ్యాయురాలు చంద్ర ,వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ శాంతా,లు మాట్లాడుతూ కిషోర బాలికల హక్కులు, బాల్య వివాహాలవలన కలిగే కష్టానష్టాలు, ఆపదసమయంలో ఆడుకునేందుకు ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్లు స్వీయరక్షణ,వ్యక్తిగత సామాజిక శుభ్రత,బాలికల విద్యాహక్కు,అక్రమరవాణ, అనాధపిల్లల ఆదరణ, సంక్షేమం ,బాల కార్మికవ్యవస్థ నిర్ములాన, లైంగిక వేధింపుల నుంచి రక్షణ ,బాలల హక్కులు చట్టాలు,కోషోర బాలికల తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశలపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి వసంతకుమారి, ఐసిడిఎస్ ఆగామోత్కూర్, మాడ్గులపల్లి సెక్టార్ సూపర్వైజర్లు జె. నాగమణి, కుర్రి లక్ష్మి, సిహెచ్ సునీత, బయాలజీ ఉపాధ్యా యురాలు పి జ్యోతి, ఎంశ్వేత, జి కల్పన, జే కల్పన ,సయ్యద్ వసీం,పరమేశ్వరి ,జమున్నీసా బేగం, ఎన్ జ్యోతి, భవాని, ఎస్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు అల్లుబెల్లి రజిత, ఎఎన్ఎం ఝాన్సీ, ఆశా వర్కర్ కవిత,తోపాటు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వ్యూహ కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని,తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు 21/06/2025 శనివారం రోజున ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో అంజమ్మ,మాధవి, దార్గుపల్లి నరేష్,నారాయణ, రమేష్ గౌడ్, నరేష్ సింగ్,అలీం, తాహెర్, బురాన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనగామ ఎమ్మెల్యేకు పరీక్షలు...పలు సూచనలు చేసిన... యశోద ఆసుపత్రి డాక్టర్ల బృందం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల అనుకోకుండా జరిగిన (ప్రమాదవశక్తు) గాయానికి గురి అయి... హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో డా. ఉదయ్ కృష్ణ గారి నేతృత్వంలోని వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించారు. శనివారం రోజు వైద్యులు ఎమ్మెల్యేని పరీక్షించి, పలు సూచనలు అందించారు. ఇంకా కుట్లు పూర్తిగా మానకపోవడం వలన...



ఇన్ఫెక్షన్ ప్రమాదం ఉన్న నేపథ్యంలో వచ్చే శుక్రవారం వరకు విశ్రాంతి అవసరమని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సలహా ఇచ్చారు. ఈ సమయంలో జనగామ ఎమ్మెల్యేకి అవసరమైన విశ్రాంతి దృష్ట్యా అందరూ సహకరించగలరని వారు కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**దుబ్బాక అక్షిత ప్రతినిధి.**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండలంలోని రాయపోల్ బేగంపేట కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ బాల మహారాజ్ ఆరోగ్య సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగ అన్నారు. ఉరుకుల, పరుగుల ఆధునిక సమాజం, రకరకాల శారీరక,మానసిక రుగ్మతల బారినపడుతూ ఉందని, దీనికై ప్రతిఒక్కరూ యోగ జీవితంలో భాగంచేసుకోవడం ద్వారా శరీరము మనసు సమన్వయం సాధించి,ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చు కోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేగంపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు



నాగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బల్ల మహారాజ్ ఆరోగ్య సిబ్బంది మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడూరులో ఘనంగా యోగా దినోత్సవం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి,**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, చేర్యాల మండలంలోని తాడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన రామకృష్ణ, మిషన్ సభ్యులు అరుణ మరియు మంతపురి గణేష్ కలిసి ధ్యానం వల్ల కలిగే లాభాలను, యోగా ఆసనాల గురించి విద్యార్థులకు వివరించగా, హైదరాబాద్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీరింగ్ లక్ష్మారెడ్డి విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించి, వారికి ఉపయోగపడే వస్తువులను



బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికొండ శ్రీరాములు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు నర్ర భూపాల్ రెడ్డి , నర్ర మహేందర్ రెడ్డి, గ్రామ యువకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో...! ఉచిత వైద్య శిబిరం...!!

## 350 మందికి వైద్య పరీక్షలు...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజు వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచన్నపేట మండలం పడమటికేశపూర్ గ్రామంలో... మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క సౌజన్యంతో... ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 350 మంది పైగా పాల్గొని సద్వినియోగ పరుచుకున్నరు. కార్యక్రమంలో చల్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలతో మాట్లాడుతూ...



ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కి, ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మా గ్రామానికి మరెన్నో జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ గారి వైద్య బృందం 22 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి, గోపాల్ , నూకల నర్సిరెడ్డి, గౌరవ సలహాదార దునుకు వేలాద్రీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యోగ వల్ల ఎన్నో ఉపయోగాలు



**డిండి , అక్షిత ప్రతినిధి :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై బి,రాజు విచ్చేసి యోగా విశిష్టతను యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన తెలిపారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రాచీన కాలంలో మన భారత దేశంలోనే పుట్టిన యోగ నేడు ప్రపంచంలో సుమారు 173 దేశాలు అనుసరిస్తున్నాయని అయన అన్నారు. అంతరించిపోతున్న యోగాను భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల ప్రపంచం మొత్తం పఠించే విధంగా తీసుకురావడం హర్షనీయమని పేర్కొన్నారు యువకులు విద్యార్థులు ప్రజలు యోగాను తప్పకుండా చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు భయ్యా మల్లయ్య, శిరిడి సాయి దేవాలయ చైర్మన్ పానుగంటి లక్ష్మీనరసింహ, ఖాయితి పర్వత్ రెడ్డి, లాలూ నాయక్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, ఏ.టి కృష్ణ, దూదిపాల సుజాత, ఎలాకుర్తి మల్లేష్, జూలూరు వెంకటేష్, తుమ్మల దామోదర్ రెడ్డి, ఏటి రాధిక, సింకారు సైదా, గుర్రం సురేశ్, గాయాల రాఘవేందర్, సాయి గౌడ్, రాజు, పోలీస్ సిబ్బంది రవి పద్మ అనూష డేవిడ్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా యోగ చేయాలి

## – ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష అన్నారు. శనివారం నాడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రామన్నపేట కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడ యోగ మాస్టర్ చందన గైడెన్స్ ప్రకారం జడ్జీ తో పాటు పాల్గొన్న వారందరూ వివిధ రకాల ఆసనాలు చేస్తూ మానసికంగా, శారీరకంగా వత్తిడి ల నుండి విముక్తి పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో వ్యక్తి రోజు వారీగా చేసే పనులలో ఎంతో ట్రేస్ కి గురై ఉంటారు కావున ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం వల్ల మనస్సు, తేలికపడి యాక్టివ్ గా ఉంటూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు అడ్వకేట్ లు, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు, విద్యార్దులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం...!

### ఆరోగ్యకర జీవితానికి ప్రధాన సూత్రం యోగ...!!

### శరీరం, మనస్సు కి శక్తినిచ్చేదే యోగ...!!!

### మనస్సును నిశ్శబ్దం చేసే అభ్యాసమే యోగ...!!!!

### ప్రతీ ఆసనం ఆరోగ్యాన్ని ఇస్తుంది...

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని... జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో... స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని... ఇందుకోసం యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని... యోగ ను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా స్థాయిలోనే కాక మండల స్థాయిలో వివిధ ప్రదేశాల్లో పాఠశాలలో, కార్యాలయల్లో కూడా నిర్వహించామన్నారు. నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగ ను అలవాటు చేసుకోవాలని... దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. యోగ శారీరక, మానసిక.. ఆరోగ్యాన్ని... మెరుగుపరచడంలో సహాయపడుతుందని... యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని.... వయస్సు తో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు.. యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు ...



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని నిజం చేయడానికి పధకరచన చేసిన సిద్ధాంతకర్త, అమరజీవి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14 వ వర్ధంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ శనివారం రోజు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ మస్జిద్ బండ కార్యాలయ ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల తో అలంకరించి ఘన నివాళులు అర్పించారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతానికి పునాది వేసిన జయశంకర్ కృషిని స్మరించుకోవడం జయశంకర్ ఆదర్శాలు తెలంగాణ యువతకు మార్గదర్శకం అని నొక్కిచెప్పడం.తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస దాకా పోరాడిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ వారు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు గా ఉంటారని అన్నారు. ఆ మహనీయుడి 14 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, చర్య, గంగాధర్ గౌడ్, సుమన్, జమ్మయ్య, శ్రీకాంత్ యాదవ్, మల్లేష్, బస్వారాజ్, డాక్టర్ రవికుమార్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి ముదిరాజ్, నవీన్ గౌడ్, రాజు గౌడ్, మున్నా, శంకర్, శ్రీనివాస్, రామ దేవి, స్వరూప, శశికళ, ఆశ మారాజు, దివ్య, నిరూప, సునంద, శివాజీ, సురేష్ యాదవ్, మహేష్, ప్రవీణ్, రాకేష్ ,లడ్డు, శ్రీశైలం యాదవ్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి మండల శాఖ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి వినతిపత్రం అందజేత

**ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

రాయపోల్ గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకి విచ్చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి రాయపోల్ భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామం లోని చాలా రోజుల నుండి ఉన్నటువంటి రోడ్డు సమస్య, ఇందిరమ్మ ఇల్లు ప్రక్షాళన చేసి గ్రామం లో ఉన్నటువంటి పేద ప్రజలకి పార్టీలకి అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని కోరడం జరిగింది. రైతు భరోసా కూడా తక్షణమే రైతులకు విడుదల చేయాలనీ తెలియజేస్తూ పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి, నిట్టు శ్రీశైలం, విష్ణువర్ధన్ రెడ్డి, రమణ రెడ్డి, రావుల మల్లేష్, నర్సింహా, మహేందర్, సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు, పాల్గొనడం జరిగింది.



# ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సిపిఎం డిమాండ్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

:ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. శనివారం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు రైతు భరోసాను నిలిపివేయడం సరైనది కాదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రంగారెడ్డి జిల్లాలోని 10 మండలాలకు రైతు భరోసా నిలిపివేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ కు ఆనుకొని ఉన్న మండలాలలోని రైతులు ఆకుకూరలు, కూరగాయలు పండించి చాలా అభివృద్ధి అయ్యారనే సాకుతో రైతు భరోసా నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. భూమిని సాగు చేసుకోని జీవిస్తున్న ప్రజలకు ఆసరా కావలసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై వివక్షత చూపడం సరికాదన్నారు. దాదాపు ఇబ్రహీంపట్నం మండలంలో 20వేల మంది రైతులకు రైతు భరోసా నిలిపివేశారన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఈనెల 23న ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# భద్రకాళి దేవస్థానం పాలక మండలి సభ్యుడు గా పాలడుగుల ఆంజనేయులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

భద్రకాళి దేవస్థానం పాలకమండలి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా సోమిడి కి చెందిన పాలడుగుల ఆంజనేయులు భద్రకాళి దేవస్థానం పాలకమండలి సభ్యుడు గా నియమించారు. ఈ సందర్భంగా శనివారం ప్రమాణస్వీకారం చేశారు ఈ పదవికి ఎంపిక చేసిన హన్మకొండ శాసనసభ్యుడు నాయిని రాజేందర్రెడ్డి ఇతర అధిష్టానం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ భద్రకాళి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం



తీసుకోవలసిన కార్యాచరణను సమిష్టి కృషితో తీసుకొని దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆంజనేయులు అభినందించారు.

# నిజమైన తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్

## -తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

## -14 వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించి ఉదమకారులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు తెలంగాణ ఉద్యమ కారులు నివాళులర్పించారు. శనివారం ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద కు ఖాళీగా చేరుకున్న ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ మట్టికి పోరు పాఠం చెప్పిన గొప్ప అధ్యాపకుడు ఆచార్య జయశంకర్ సార్ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. ఐదు దశాబ్దాలపాటు తెలంగాణ ఉద్యమ బాటలో అలుపెరుగక సాగిన పతికుడు మూడు దశల తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్ష సాక్షి అయినా జయశంకర్ అని గుర్తు చేశారు. భారతదేశంలో పార్టీకి అవకాశం ఇచ్చారని తెలంగాణ ప్రజలకు ఉద్యమకారులకు వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పందాలోనే రేవంత్ రెడ్డి కూడా నడిస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. నీళ్లు నిధులు నియామకాలు అంటూ ఆంధ్ర పెత్తనం దారులపై చేసిన ఉద్యమం ఇంకా మాకు గుర్తుందని ఆ పోరాటస్ఫూర్తితో జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ఎందాకైనా వెళ్తామని ఏ ప్రభుత్వాన్ని అయినా పడగొట్టేందుకు వినకాడబోమని సోమయ్య అన్నారు అన్నారు. అనంతరం ముల్క సురేష్ మాట్లాడుతూ గల్లి నుంచి ఢిల్లీ దాకా ఢిల్లీ నుంచి అమెరికా దాకా తెలంగాణ నినాదాన్ని వినిపించిన గొప్ప త్యాగశీలి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు



హైదరాబాద్ విలీనం తరువాత ఉద్యోగాలన్ని ఆంధ్రావలస వాదులు దోచుకుపోవడాన్ని చూసి చలించిన జయశంకర్ సార్ లాంటి వారు ముల్కీ నాన్ ముల్కీ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదంతో అనేకమంది నిరుద్యోగులను ఏకం చేసి నాటి ప్రభుత్వాలపై ఫజిల్ అలి కమిషన్ కి నివేదిక ఇచ్చిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్ అని సోమయ్య అన్నారు. అనేక బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను అస్తవ్యస్తం చేసి ఉద్యమకారులకు వారి తల్లిదండ్రులకు అన్యాయం చేసి అప్పనంగా తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ సమాజం ఏ విధంగా బుద్ధి చెప్పిందో గుర్తు చేసుకోవాలని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కుటుంబమంతా తెలంగాణ దోచుకుందని బత్తుల సోమయ్య అన్నారు. దోపిడీ దారులకు బుద్ధి చెప్పాలని తలంచిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ సర్దార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమకారుల హక్కులు సాధించుకుంటామని కలిసి వచ్చే ఉద్యమ సంఘాలన్నింటినీ ఉద్యమకారులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ప్రభుత్వ మాట వినకుంటే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. నివాళులర్పించిన వారిలో పాలకుర్తి కృష్ణ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంబాల రామారావు, ఎస్ కే ఫక్రుద్దీన్ ఉల్లంగి పద్మ టి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ జంగిపల్లి రవి తునికి పాటి చారి మందడి వెంకటేశ్వర్లు వడిత్యా రాజేష్ నాయక్ కాలింగ్ గురవయ్య షేక్ అబ్జల్ కూరపాటి కృష్ణమూర్తి చిట్టిమల్లు రామాంజనేయులు కుర్రి ముత్తయ్య నరాటి చంద్రమోహన్ వడ్డెబోయిన వెంకటేశ్వర్లు లంజపల్లి రామస్వామి ఏపూరి సత్యనారాయణ ఉల్లూరి చంద్రకళ బత్తుల సుమతి బుజ్జయ్య కొత్త వెంకటరెడ్డి బండి వెంకట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ సాధన స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన మహా మనిషి అని, అడుక్కుని తింటానికైనా సిద్ధపడతాము కాని ఆంధ్ర వాళ్ళతో కలిసి ఉండలేమని ధైర్యంతో ఫజల్ కమీషన్ కు తెగేసి చెప్పిన దీశాలి జయశంకర్ సార్ అని ఆయన గుర్తు చేశారు. ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. జయశంకర్ సార్ చిత్రపటానికి నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు పూలమాల వేయగా,



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జిల్లా కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమల్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య చింతలచెరువు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# “ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ...ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం “యోగా” అన్నారు. ఉరుకుల, పరుగుల ఆధునిక సమాజం, రకరకాల శారీరక,మానసిక రుగ్మతల బారినపడుతూ ఉందని, దీనికై ప్రతిఒక్కరూ “యోగా”ని జీవితంలో భాగంచేసుకోవడం ద్వారా శరీరము మనసు సమన్వయం సాధించి,ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చు కోవచ్చునని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు,ఎం సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరి,కె. వి. రావు,అన్నపూర్ణ,నరసింహరావు,మాధవి,నాగమణి,బి కోజి జానయ్య,అఫ్రూన్, భానుమతి,ఎన్ వి, కె వెంకటరెడ్డి ,బాలు రామ్మూర్తి,కే శ్రీనివాస్ రెడ్డి,కే శ్రీనివాసరావు,లాల్ సాహెబ్,సరస్వతి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి

## సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## పులే విదేశీ విద్యా జ్యోతి పథకం రెండువేల మందికి అందించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35 వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలోనైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసినారు. తక్షణమే ముఖ్యమంత్రి పూలే విదేశీ విద్యా జ్యోతి పథకానికి సంబంధించిన ఫైల్ పై సంతకం చేయాలని డిమాండ్ చేసినారు. బిసి నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబీసీ ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని విమర్శించినారు. ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ లో కానీ సంక్షేమ పథకాలలో కానీ సంచార జాతులకి అన్యాయం జరుగుతుంది మరియు వారికి చేరటం లేదు కాబట్టి సంచారజాతులను ఆదుకునే విధంగా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసగిస్తుందని, తప్పుల తడక కులగణనతో బీసీలకు అన్యాయం చేసిందని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందని, బడ్జెట్ లో




బీసీల సంక్షేమానికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని మంత్రివర్గంలో ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించి ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉద్యమాల ద్వారా ఎలాగైతే దేశవ్యాప్తంగా కుల గణన సాధించామో భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీ సమస్యలను పరిష్కరించుకుందామని బీసీల డిమాండ్లను సాధించుకుందామని దీక్షా శిబిరంలో బీసీ నాయకులు తీర్మానించారు. బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్ బండి డేనియల్ నేదునూరి రాజమౌళి బుట్టి శామ్ యాదవ్ దారా జనార్ధన్ ఆకారపు మోహన్ కేడల ప్రసాద్ తాడిశెట్టి క్రాంతి రాచకొండ ప్రవీణ్ వేణుమాధవ్ గౌడ్ డాక్టర్ తండు నాగయ్య వంగపండ్ల నరేందర్ డాక్టర్ శ్రీనివాస్ కృష్ణకుమార్ హైమావతి బేబీ డాక్టర్ విజయ్ ప్రకాష్ శ్రీధర్ దామోదర్ గోగికార్ రవీందర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం

## యాద్గార్ పల్లి జడ్పిహెచ్ఎస్ లో అంతర్జాతీయ యోగా డే



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలోఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మిర్యాలగూడ స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎం.శేషగిరిశర్మ యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ నిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి , ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా యోగ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించి నిత్యం సాధన చేయిస్తున్న పిడి వెంకట రత్నం, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపిఓ ఎం.రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడిపి నాయకులు నన్నూరి నర్సిరెడ్డి బక్కని నరసింహులు ని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెం విజయ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి జిల్లాలో పలు అన్న ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రాగా వారిని ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు ఖమ్మం పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య గుండె పిన్ని నాగేశ్వరావు గుడిపూడి నాగేశ్వరరావు ఎర్రం జేమ్స్ సౌలం లావణ్య జగదీష్ మంగమ్మ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం-ఖమ్మం మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎటువంటి ముందస్తూ నోటీసులు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయడం ద్వారా ప్రజల గొంతును అణిచివేయాలన్న ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలు తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని నామ పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని ఆయనపై పెట్టిన అన్ని తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్రలతో బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం ఇంకా ఉధృతమవుతుందని నామ స్పష్టం చేశారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో యోగాసనాలతో జోష్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో యోగాసనాలతో జోష్ నిండింది. పాఠశాల చిన్నారులు పలు రకాల యోగాసనాలు చేస్తూ అందరిని అబ్బురపరిచారు. 12 రకాల సూర్య నమస్కారాల భంగిమలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. ఉచ్వాస నిస్వాసలతో ప్రాణాయామం ముద్రలు ధ్యానం నిర్వహించిన చిన్నారులు పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా గడిపారు. యోగా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విశ్వం అంతటికి మన దేశం అందించిన గొప్ప బహుమానం యోగా అని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం ప్రాణాయామం ధ్యానంతో మానసిక ఉత్సాహం పెరిగి నిత్య ఆరోగ్యాన్ని కలిగి ఉంటామని తెలియజేశారు. తమ పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో యోగాసనాలు చేయడం వారికి యోగ పట్ల ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నదని తెలిపారు. ప్రపంచంలో 200 దేశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం ద్వారా మన దేశ ఖ్యాతి ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాయపోల్ గ్రామంలో ఘనంగా యోగా దినోత్సవం

### ఇబ్రహీంపట్నం మండల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : అంతర్జాతీయ యోగ దినోత్సవని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ వీర పట్నం మండల్ అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయపోల్ గ్రామంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యోగ యొక్క ప్రాముఖ్యత , రోజు దినచర్యలో భాగంగా యోగ మనము అలవాటు చెసుకుంటే మన ఆరోగ్యం బాగుంటుంది అని అయన వివరించారు. యోగ యొక్క ప్రాముఖ్యత తెలుపడానికి వక్త గా రమేష్, ముఖ్య శిక్షక్ గా శ్రీనివాస్ రెడ్డి రావడం జరిగింది. ఈ కారక్రమానికి కొ ఆర్డినేటర్ గా దండే శ్రీశైలం, రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం , జిల్లా నాయకులు రమణ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి మొగిలి గణేష్, వేణుగోపాల్ రెడ్డి, మల్లేష్, వివిధ గ్రామాల నుండి బీజేపీ మండల్, జిల్లా నాయకులు, బూత్ ప్రెసిడెంట్ లు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# చట్టాలపై అవగాహన

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బాల, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ బాలల హక్కుల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ ఎం.వెంకటసింహా అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ మోడల్ స్కూల్, కాలేజిలో బాలల చట్టాలు, సమస్యలు, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ యం వేంకటసింహ, సూపర్వైజర్ ఆర్.వాణీ, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ రూపశ్రీ, హెల్త్, డిపార్ట్మెంట్ , శ్రీనివాస్ , రెహానా, జయరాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రంజిత, ఆశ వర్కర్ కుమారి, అంగన్వాడీ టీచర్, దుర్గా భవాని, పిల్లలు పాల్గొనడం జరిగింది. అశ్వీత ఎన్జీవో, జి కవిత పాల్గొన్నారు.



# స్ఫూర్తి ప్రదాత... జయశంకర్ సర్

### ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాతకొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శనివారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూజయశంకర్ సారు తెలంగాణ కోసం చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు.జయశంకర్ సార్ కేవలం ఒక విద్యావేత్త మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారు. తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి, ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి అన్నారు.ఆయన ఆశయా లను కొనసాగించడానికి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా కలిసి పనిచేయా లన్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరం భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### తుర్కయంజల్ పురపాలక సంఘం కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్, అక్షిత ప్రతినిధి:

తుర్కయాంజాల్ పురపాలక సంఘం సెయింట్ పాల్స్ ఫార్మసి కాలేజ్ లో "ఆరోగ్య దిశగా యోగా" ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.నిద్ర, ఒత్తిడి నిర్వహణకు మానసిక ప్రశాంతతను అందిస్తుంది.రక్త ప్రసరణ మెరుగును, శరీర సరళతను, ఆస్థిమౌలిక శక్తిని పెంచుతుంది. రోజువారీ ఒత్తిడిని తగ్గించి, ధ్యానవంతమైన జీవనవిధానాన్నే ప్రోత్సహిస్తుంది. పౌరుల మధ్య సంబంధాలను బలపరిచే సంఘర్షణాత్మక సదస్సు ప్రకృతితో సమన్వయం, సంపూర్ణ ఆత్మ జాగృతి పెంచుతుంది."యోగా ద్వారా పౌరుల తాజా శారీరక శక్తి, మానసిక ప్రశాంతతను పెంపొందించడమే కాదు,వారి జీవనశైలిని మరింత సృజనాత్మకంగా మార్చే మార్గాన్ని చాటుతోంది" అని యోగా గురువు డాక్టర్ కిరణ్మయి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్, మున్సిపల్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

